
నల్గొండ, జూలై 13:

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి యేటా ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తోంది. గత యేడాది లక్ష్యంలో సుమారు 50 శాతం మాత్రమే పంపిణీ చేయగా ఈసారి ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ రూపొందించక పోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 275 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 19,220 మంది సభ్యులున్నారు. ఇందులో 88 మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 4,217 మంది మహిళలు, 187 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల్లో 15,003 మంది పురుష మత్స్యకారులు సభ్యులుగా ఉన్నారు. మూడేళ్ల క్రితం వరకు ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడానికి ఏప్రిల్ నెలాఖరులో టెండర్ల ప్రకటన విడుదల చేసి మే రెండో వారంలో టెండర్లు ఖరారు ప్రక్రియ పూర్తి చేసేవారు. రెండేళ్లుగా ఆలస్యం అవుతుండడంతో లక్ష్యంలో 50 శాతం మాత్రమే పంపిణీ చేశారు. ఈ సారైనా వంద శాతం లక్ష్యం మేరకు ఉచిత చేప పిల్లల పంపిణీ చేస్తారని మత్స్యకారులు భావించినా ఇప్పటికీ పంపిణీపై ప్రభుత్వం నుంచి స్పష్టత రాలేదు. రెండేళ్లుగా చేప పిల్లలు పంపిణీ చేసిన కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు పూర్తి బిల్లులు చెల్లించలేదు. అరకొరగా బిల్లులు చెల్లిస్తుండడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు.

జాతీయ తెలుగు దినపత్రిక


ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 18-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# చేప పిల్లల పంపిణీపై నీలినీడలు

- గత యేడాది 50 శాతం మాత్రమే పంపిణీ
- ఈ యేడాది ఇప్పటి వరకు రూపొందని కార్యాచరణ
- బిల్లులు రాకపోవడంతో ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు



## ధర్మేంద్ర ప్రధాన్‌చే రాజీనామా చేయించాలి..

- సోనం వాంగ్ చుక్ ప్రాణాలు కాపాడాలి
- ప్రజా సంఘాల డిమాండ్

2 లో..

## మైనర్ బాలికపై లైంగిక దాడి

- బాలికకు మాయ మాటలు చెప్పి హత్యాచారం
- ముగ్గురు నిందితులపై ఫోక్సో బీఎన్ఎస్ కేసు నమోదు

2 లో..

**హాలియా,జూలై17(ప్రజా జ్యోతి):** సమాజం ఎటు వెళ్తోంది టెక్నాలజీ మారుతోంది.కాలం మారుతుంది.కానీ కొందరి వికృత బుద్ధులు మాత్రం మారడం లేదు అనడానికి నిదర్శనంగా నిలిచే ఒక అత్యంత దారుణమైన ఘటన నల్లగొండ జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే అనుముల మండలం పరిధిలోని కుపాస్ పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికపై ఇద్దరి యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు.గత కొంతకాలంగా నిందితులిద్దరూ బాలికను బెదిరించి లైంగిక దాడికి తెగబడుతున్నారు. పాఠశాలకు వెళ్లే బాలికకు తొలుత ఓ యువకుడు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు.



# మైనర్ బాలికపై లైంగిక దాడి

**- బాలికకు మాయ మాటలు చెప్పి హత్యాచారం**

**- ముగ్గురు నిందితులపై ఫోక్సో బీఎన్ఎస్ కేసు నమోదు**

**హాలియా,జూలై17(ప్రజా జ్యోతి):**
సమాజం ఎటు వెళ్తోంది టెక్నాలజీ మారుతోంది.కాలం మారుతుంది.కానీ కొందరి వికృత బుద్ధులు మాత్రం మారడం లేదు అనడానికి నిదర్శనంగా నిలిచే ఒక అత్యంత దారుణమైన ఘటన నల్లగొండ జిల్లాలో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే అనుముల మండలం పరిధిలోని కుపాస్ పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికపై ఇద్దరి యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు.గత కొంతకాలంగా నిందితులిద్దరూ బాలికను బెదిరించి లైంగిక దాడికి తెగబడుతున్నారు. పాఠశాలకు వెళ్లే బాలికకు తొలుత ఓ యువకుడు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. అనంతరం ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడు. ఆ తర్వాత మరో యువకుడికి ఈ విషయం తెలిసింది. దీంతో అందరికీ చెబుతానంటూ బెదిరింపులకు దిగాడు. ఎవరికి చెప్పకుండా ఉండాలంటే తాను చెప్పినట్లు వినాల్సిందేనని హెచ్చరించాడు. ఆపై అతను కూడా బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇలా కొంతకాలం జరిగిన తర్వాత బాలిక గర్భం దాల్చింది. విషయం ఇంట్లో తెలియడంతో చిన్నారిని తల్లిదండ్రులు గట్టిగా నిలదీశారు.దీంతో అసలు విషయాన్ని ఆమె వెల్లడించింది. వెంటనే పోలీసులను బాధిత తల్లిదండ్రులు ఆశ్రయించారు. తమ కుమార్తెకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. బాధిత బాలిక ఇచ్చిన ఫిర్యాదు నిర్వహించిన వైద్య పరీక్షల నివేదికలు ప్రాథమిక దర్యాప్తులో లభించిన ఆధారాలు మేరకు నిందితులు ఆదిమల్ల అజయ్ బండారు అఖిల్ పేర్ల రమణమ్మలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు నూతన చట్టం ప్రకారం ఫోక్సో కేస్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం నిందితుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు ఎస్సై సాయి ప్రశాంత్ తెలిపారు.మరోవైపు యువకుల చేసిన పనికి గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించి చిన్నారుల మన ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.

## రామన్నపేట తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

**కేకే కమిటీ సభ్యులకు వినతి పత్రం అందించిన బొడ్డుపల్లి లింగయ్య**



**రామన్నపేట జూలై 17 (ప్రజా జ్యోతి):** రామన్నపేట మండలం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య హైదరాబాదులో నిర్వహించిన ఉద్యమకారుల సమావేశానికి హాజరై ప్రభుత్వం నియమించినటువంటి కేకే కమిటీకి రామన్నపేట మండల వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని వినతి పత్రం అందించడం జరిగినది.

## ఆందోళ్ మైసమ్మ హుండీ లెక్కింపు

**- 144 రోజుల కానుకలతో రూ.15.13 లక్షల ఆదాయం**



**చౌటుప్పల్, జులై 17 ( ప్రజా జ్యోతి ):**చౌటుప్పల్మండలం దండుమల్కాపురంలోని శ్రీ ఆందోళ్ మైసమ్మ దేవస్థాన హుండీని శుక్రవారం లెక్కించగా రూ. 15,13,204 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు. గత 144 రోజులుగా భక్తులు సమర్పించిన కానుకల్లో నోట్ల రూపంలో రూ.14,26,800, చిల్లర రూపంలో రూ.86,404 లభించినట్లు వెల్లడించారు.దేవాదాయ శాఖ నల్గొండ సహాయ కమిషనర్ కె. భాస్కర్ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ కంచర్ల అశ్విన్‌రెడ్డి, ధర్మకర్తలు జొన్నగంటి దాసు, రాజేష్, రాజీవ్, బాబు, ఆనంద్‌రెడ్డి, శివచారి, నరసింహ, మహేందర్‌రెడ్డి యువరాజు, పి. రమేష్ శ్రీకాంత్, సబిత, ఉపసర్పంచ్ మీసాల నరసింహ, జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి, శ్రీవారి సేవా సమితి సభ్యులు, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి వినతి

**- మెగా షోరూమ్ నిధులు, టెస్కో ధరల పెంపు కోరిన పాలకవర్గం**



**చౌటుప్పల్,జులై 17 ( ప్రజా జ్యోతి ):**
కొయ్యలగూడెం చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గం,స్థానిక కాంగ్రెస్ నాయకుడు మాచర్ల సంతోష్ కుమార్‌తో కలిసి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఎమ్మెల్యేకు వారు వినతిపత్రం అందజేశారు.మెగా షోరూమ్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి తక్షణమే నిధులు విడుదల చేయాలని, టెస్కో ద్వారా చేనేత వస్త్రాల కొనుగోలు ధరలను పెంచాలని, చేనేత కార్మికులకు బకాయిలను సకాలంలో చెల్లించాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు ఉన్న క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేసి చేనేత రంగానికి ఊతమివ్వాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారని మాచర్ల సంతోష్ కుమార్ తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘం నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మేంద్ర ప్రధాన్ చే రాజీనామా చేయించాలి

**-సోనం వాంగ్ చుక్ ప్రాణాలు కాపాడాలి -ప్రజా సంఘాల డిమాండ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 17(ప్రజాజ్యోతి):**
పర్యావరణవేత్త,ఉద్యమకారులుసోనం వాంగ్ చుక్ నిరాహార దీక్షను ప్రభుత్వం విరమింప చేయాలి,ఆయన ఆరోగ్యాన్ని కాపాడాలని నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పర్యావరణవేత్త,ఉద్యమకారులుసోనం వాంగ్ చుక్ గత 20 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిననిరాహార దీక్షకు మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యావేత్త,పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ నీట్ పేపర్ లీకేజీ అంశాన్ని తీవ్రంగా పరిగణించాలని,నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చే రాజీనామా చేపించాలని డిమాండ్ చేస్తూ 20 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కేంద్రం స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు.ప్రజా ఉద్యమాలను గౌరవించి ధర్మేంద్ర ప్రధాన్ చెరాజీనామా చేపించి వాంగ్ చుక్ విలువైన జీవితాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ప్రవేశ పరీక్షలు,ఉద్యోగ పరీక్షలు లీక్ అంశాన్ని ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించాలని అన్నారు.మరణించినవిద్యార్థులకున్యాయం చేయాలన్నారు.పేపర్ లీకేజీ చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ లింగంపల్లి భద్రయ్య,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు,డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య,డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్,పాల్వాయి బిక్షం ,కె యోగానంద, బయ్య దేవేందర్, ఫజల్ అబ్ ఖాన్, ఏ గణిత,కరీం ,కోటయ్య, మాధవరెడ్డి ,విద్యార్థి సంఘ నాయకులు ఆవుల నాగరాజు , చర్లపల్లి వెంకటయ్య,నవీన్, మెంతబోయిన సైదులు, రామకృష్ణ, క్రాంతికుమార్, మన్నూరు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# అంకుశం లోవరాజు జ్ఞాపకార్థంగా అన్నదానం



**నార్కట్ పల్లి, జూలై 17 ( ప్రజా జ్యోతి):**
నర్సిపట్నం, తూర్పుగోదావరి జిల్లా వాస్తవ్యులు కీ "శే అంకుశం లోవరాజు జ్ఞాపకార్థంగా ప్రేమతో వారి భార్య అంకుశం ఉమదుర్గ, కూతుర్లు అల్లుండు పూర్ణ దుర్గ - మెహర్ బాబు, మరియు లలిత అంబికా,కలిసి బిక్షాటన చేసే వారికీ,నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా 602 రోజున పౌష్టిక ఆహారమైనటువంటి చికెన్ తోటి అన్నదానం చేయడం జరిగింది.అంకుశం లలిత అంబికా మాట్లాడుతూ... మా నాన్న ఆకస్మికంగా మా నుండి దూరమైనా, జ్ఞాపకాలు చెరిగిపోలేదు,ఈ అన్నదానం కి ఎదురుగా మేం చిన్న వ్యాపారం నడుపుతూనే చూస్తుంటాం, నిత్యం ఇక్కడ నిరుపేదలకు ఉచితంగా 100మందికి అన్నం పెట్టడం మాకు చాలా నచ్చింది,ఎప్పటినుంచో ఇక్కడ మేం కూడా అన్నదానం చేపియాలి అనుకున్నాము ఆర్థికంగా లేకపోయినా ఇతరులకు సహాయం చేసే స్నేహ గుణం నేర్పాడు మా నాన్న , ఆ స్ఫూర్తి తోనే ఈ రోజు 100 మంది నిరుపేదల ఆకలి తీర్చటం జరిగింది.ఎప్పటికి ఇలాగే జరుపుతాం అని తెలియజేసారు, ఈ రోజు చాలా ఆనందంగా ఉంది అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఒరుగంటి నాగమణి,విక్రమాచారి గుంటూరి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యమే రక్షణ.. డ్రై డేలో వైద్య సిబ్బంది సందేశం



**భూదాన్ పోచంపల్లి, జూలై 17 (ప్రజాజ్యోతి):**
భూదాన్ పోచంపల్లిలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జె. శంకర్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, దోమల నివారణ, డెంగ్యూ--మలేరియా వంటి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటిస్తూ దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ పద్మావతి, జానకి, లక్ష్మణ్‌బాబు, ఆశా కార్యకర్తలు కె. మమత, వి. మమతతో పాటు మున్సిపల్ వార్డ్ అధికారి పాల్గొన్నారు.

# ఉత్తమ ఆశా కార్యకర్తగా సంతోషకు జిల్లా స్థాయి ప్రశంసా పత్రం



**భూదాన్ పోచంపల్లి, జూలై 17(ప్రజాజ్యోతి):** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మండలంలోని కాప్రాయపల్లి గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త సంతోషను ఉత్తమ ఆశా కార్యకర్తగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణితో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# సీసీ కెమెరాలతోనే నేరాల నియంత్రణ

**– ఎస్.లింగోటంలో అవగాహన సదస్సు- సీఐ జి. మన్మధ కుమార్**




**చౌటుప్పల్ జులై 17 ( ప్రజా జ్యోతి ):** గ్రామాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాల నియంత్రణతో పాటు నిందితులను త్వరగా గుర్తించడం సాధ్యమవుతుందని చౌటుప్పల్ సీఐ జి.మన్మధ కుమార్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్.లింగోటం గ్రామంలో ఎస్ఐ యాదగిరితో కలిసి సీసీ కెమెరాల ప్రాధాన్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. గ్రామంలోని కిరాణా దుకాణాలు, హోటళ్లు, ఇతర వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతోనే గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దవచ్చన్నారు. పోలీసుల పిలుపునకు స్పందించిన సర్పంచ్ బీమిడి ప్రదీప్ జీ, వ్యాపారులు గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో వీలైనంత త్వరగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాబినెట్ ఎలక్షన్ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు



**డోర్నకల్ జులై 17 ప్రజా జ్యోతి:** డోర్నకల్ మండల కేంద్రంలోని సెయింట్ అగ్నేష్ హై స్కూల్‌లో విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు స్వచ్ఛందంగా, క్రమశిక్షణతో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హెలెన్ రాణి మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కేవలం చదువు మాత్రమే కాకుండా, సమాజం పట్ల బాధ్యత, నిర్ణయాలు తీసుకునే శక్తి, మరియు తోటి విద్యార్థులను నడిపించే గుణాలను పెంపొందించడానికే ఈ క్యాబినెట్ ఎన్నికలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికలు విద్యార్థులకు ఓటు విలువను, దేశ రాజకీయ వ్యవస్థపై ప్రాథమిక అవగాహనను కల్పిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం గెలుపొందిన విద్యార్థి ప్రతినిధులను ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు. పాఠశాల క్రమశిక్షణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు స్వచ్ఛత వంటి వివిధ విభాగాల్లో ఈ క్యాబినెట్ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు






# హామీల అమలులో విఫలమైన పాలకులు

**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి జులై 17** ఇచ్చిన అనేక హామీలను అధికారంలో కూర్చున్న పాలకులు అమలు చేయటంలో పూర్తిగా ఫలమైనారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. నేడు చిన్న గూడూరు లోని దాశరధి సెంటర్లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని, రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేస్తానని, విత్తన ఎరువుల తదితర ఖర్చులు తగ్గిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. పెరిగిన పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు సామాన్యుడిపై మోయలేని భారంగా మారాయని విమర్శించారు. కార్మిక లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కోట్లాదిమంది కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 11 సంవత్సరాల 22 కోట్ల ఉద్యోగాలు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. దేశంలో సహజ సర్వసంపదలను అంబానీ అదానీ లాంటి కార్పొరేటు కంపెనీలకు దోచి పెడుతున్న మోడీ ప్రభుత్వం ప్రజలను చీల్చటానికి మతాన్ని మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు. కలిసున్న ప్రజలపై చీలికతిచ్చేటందుకు చేస్తున్న కుట్రాలను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను 421 హామీలను ఇచ్చి మూడు సంవత్సరాలు అవుతున్న ఇంకా అమలు చేయలేదని అన్నారు. రైతాంగ, కార్మిక, విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలు తీవ్రతరం చేయాలని ఆయన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ డివిజన్ నాయకులు బూర్గుల మోష, టియుసిఐ జిల్లా నాయకులు బోయిని ఉప్పలయ్య, ఏఐపికేఎంఎస్ జిల్లా నాయకులు జాగటి సురయ్యతోపాటు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన

**జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ విజయ్ చంద్ర**

**డి సి ఓ ఎం విజయ కుమారి**



**బయ్యారం,,జులై 17. ప్రజా జ్యోతి.** ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచిస్తూ శుక్రవారం బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ సమన్వయంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.విజయ చంద్ర,డిసిఓ ఎం.విజయకుమారి ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నీటి లభ్యత తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు పప్పుధాన్యాలు,కూరగాయలు, ఆయిల్ పామ్ వంటి తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అనంతరం నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగార్జున సాగర్ బయ్యారం మండలంలోని చెరువులు,ఇతర నీటి వనరులలో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత,సాగునీటి పరిస్థితులను రైతులకు వివరించి,అందుబాటులో ఉన్న నీటి వనరులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులకు కందులు, పెసలు,నువ్వుల విత్తనాలను పంపిణీ చేశారు. అదనంగా రైతులు తమ వ్యవసాయ భూముల్లో కనీసం 5 ఎకరాల విస్తీర్ణంలో కూరగాయల సాగు చేపట్టి అధిక ఆదాయం పొందాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీప,నీటిపారుదల శాఖ అధికారులు,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.